
సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :47,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, బుధవారం 04-03-2026

రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విజయవంతంగా నడుపబడుచున్న హంస కలం పత్రికకు జిల్లాల వారీగా స్టాపర్లు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449


## 48 మంది ఇరాన్ నేతలను లేపేసాం : ట్రంప్



ఇరాన్ పై జరిపిన దాడుల్లో ఆ దేశానికి చెందిన 48 మంది కీలక నేతలను హతమార్చినట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

ఇరాన్ పై జరిపిన దాడుల్లో ఆ దేశానికి చెందిన 48 మంది కీలక నేతలను హతమార్చినట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.ట్రంప్ చేసిన ఈ సంచలన ప్రకటన మిడిల్ ఈస్ట్ యుద్ధ గమనాన్ని పూర్తిగా మార్చివేసింది. ఇరాన్ యొక్క అగ్రశ్రేణి నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని అమెరికా జరిపిన ఈ మెరుపు దాడులు ఆ దేశ సైనిక, రాజకీయ, అణు కార్యక్రమ వ్యవస్థలను మిగతా 2లో

## ఈ హత్య కిరాతకమైన చర్య



అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి

ఈ ఘటనను సినికల్ మర్డర్ గా అభివర్ణించిన పుతిన్

ఖమేనీ కుటుంబ సభ్యులు మరియు సైనిక అధికారులు కూడా మృతి

అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన అంటూ రష్యా అధ్యక్షుడు లేఖ

ఇది తమ చట్టబద్ధమైన హక్కు అంటూ ఇరాన్ ప్రతీకార హెచ్చరికలు

ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ మరణంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా స్పందించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో ఖమేనీ ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని 'సినికల్ మర్డర్' (కిరాతక హత్య)గా అభివర్ణించిన పుతిన్.. ఇది అంతర్జాతీయ చట్టాలను, మానవత్వాన్ని పూర్తిగా ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు.ఈ మేరకు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌కు పుతిన్ మిగతా 2లో

## ఆకునూరి మురళి ఒళ్లంతా విషం



- రేవంత్ పాలనలో విద్యావ్యవస్థ మీద కుట్రలు జరుగుతూనే ఉన్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు.
- ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.
- మూడు రోజుల క్రితం విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఇచ్చిన నివేదికను మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక చెత్తబుట్టలో వేస్తామని చెప్పారు.

రేవంత్ పాలనలో విద్యావ్యవస్థ మీద కుట్రలు జరుగుతూనే ఉన్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మిగతా 2లో

ఇరాన్, గల్ఫ్ ప్రాంతాల్లోని.. తెలుగు వాళ్లు

## అప్రమత్తంగా ఉండాలి

అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోన్న నేపథ్యంలో ఇరాన్‌తో పాటు గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

యుద్ధం కొనసాగుతున్నట్టు వస్తున్నట్టు వస్తున్న వార్తల దృష్ట్యా భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు

ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు.

అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటున్నదని పేర్కొన్నారు.

ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని తెలిపారు.

ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్‌లతోనూ సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు.

**తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్**

**అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచన**

**హైదరాబాద్‌లో మరో 3-4 కొత్త ఎలివేటేడ్ కారిడార్లు..**

**కార్పొరేషన్ భవనాల కోసం స్థలాల గుర్తింపు**

**ఆ ఫాగింగ్ పనిచేస్తోందా..?**



తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోన్న నేపథ్యంలో ఇరాన్‌తో పాటు గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్టు వస్తున్నట్టు వస్తున్న వార్తల దృష్ట్యా భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆయా దేశాల్లో ఉన్న మిగతా 2లో

## వారిని టచ్ చేస్తే.. బుల్డోజర్లతో రంగంలోకి దిగుతా

మస్కట్ ద్వారా స్వదేశానికి తిరిగొచ్చేందుకు అవకాశం

కేంద్రమంత్రి బండి సంజయ్

గాంధీ విగ్రహం ఏర్పాటు పేరుతో పేదల ఇళ్లు కూల్చి వేయడం దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తే.. పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తామని బండి సంజయ్ సంచలన వార్నింగ్ ఇచ్చారు.



గాంధీ విగ్రహం ఏర్పాటు పేరుతో పేదల ఇళ్లు కూల్చి వేయడం దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తే.. పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తామని బండి సంజయ్ సంచలన వార్నింగ్ ఇచ్చారు. మిగతా 2లో

## రాహుల్ జీ .. 2 లక్షల ఉద్యోగాలేవి?



- రాహుల్ గాంధీ జీ దో లాక్ నౌకరీ దో..
- రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన వేళ కవిత ట్వీట్
- 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని సూటి ప్రశ్న
- హామీ ఇచ్చి రెండున్నరేళ్లు గడిచిందని విమర్శ

తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మీరు హామీ ఇచ్చి రెండున్నరేళ్లు అయ్యిందని మిగతా 2లో

## పేదలు, రైతులు, యువతను దోచుకుంది

**డీఎంకే సర్కార్ అవినీతిమయం**

సిక్కులకు న్యాయం కోసం కృషి

తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిపోయిందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు.



తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిపోయిందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. డీఎంకే మంత్రులు అవినీతిలో పరస్పరం పోటీపడుతున్నారని విమర్శించారు. మిగతా 2లో

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

## దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయి

**పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి**

పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ ముగిసింది.


ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ ముగిసింది. ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్ధానికి సిద్ధం మిగతా 2లో

## తప్పు చేస్తే ఎవరినీ వదలం.. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు



- ఖమ్మం నగరాన్ని ఆనుకుని ఉన్న వెలుగుమట్ల సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది.
- ఈ నేపథ్యంలో ఖమ్మం కలెక్టరేట్‌లో భూదాన్ భూముల నిర్వాసితులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిశారు.

ఖమ్మం నగరాన్ని ఆనుకుని ఉన్న వెలుగుమట్ల సంఘట రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. మిగతా 2లో

కాళేశ్వరం బ్యారేజీలు.. రూల్స్‌కు పాతరేసి

## ఇసుక మాఫియా

కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్‌ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుంది అంటూ ఘాటు విమర్శలు చేశారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ వేదికగా..'మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా?. నిబంధనలకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్సవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరం.

బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.

ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్‌పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి.

**మైనింగ్ ఈ-వేలంలో భారీగా అక్రమాలు: కేటీఆర్**

**ఆ కంపెనీల ఎంపికపై అనుమానాలు..**

**అందినకాడికి దోచుకో.. దొరికినకాడికి అమ్ముకో..**

ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్‌పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదు.



కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. బ్యారేజీ సమీపంలో మిగతా 2లో

## ప్రధానమంత్రి ముందు చూపుతోనే జన్ ఔషధ కేంద్రాల ఏర్పాటు



- తిరుమలగిరిలో 8వ జన్ ఔషధి దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
- పీఎం భారతీయ జన్ ఔషధి కేంద్రం వద్ద జన్ ఔషధి ఉత్సవాలు, ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.

తిరుమలగిరిలో 8వ జన్ ఔషధి దివస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పీఎం భారతీయ జన్ ఔషధి కేంద్రం వద్ద జన్ ఔషధి ఉత్సవాలు, ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మిగతా 2లో

డైలీ న్యూస్ పేపర్ హంస కలం

బుధవారం 04-03-2026

## తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ అత్యవసర సమావేశం
## తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఇ. అశ్వత్థామరెడ్డి



హైద్రాబాద్ **మార్చి 03 (హంస కలంన్యూస్):** హైద్రాబాద్ లో మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గతంలో ఎన్నిసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి కలిసిన సమస్యలు పరిష్కరించడంలో విఫలమైదన్నారు ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఏర్పాటు చేసి చైర్మన్ ఎన్నుకోవడం జరిగిందన్నారు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఇ. అశ్వద్ధామ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యక్ష కార్యాచరణ దిగాలని కూడా జేఏసీ నాయకులు నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీఎంయు జనరల్ సెక్రెటరీ అశ్వతామ రెడ్డి, రాజలింగం, నిరంజన్ ఎన్ ఎం యు జనరల్ సెక్రెటరీ నరేందర్, అధ్యక్షులు కమల్ రెడ్డి, ఎస్ టి ఎం యు జనరల్ సెక్రెటరీ పొన్నం హరికిషన్ టి ఆర్ ఎస్ వి కే బి ఎం ఎస్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేట్ వెంకటసాయి హోమ్స్ లో హోలీ సంబరాలు





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 3 – మార్చ్ –26** జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని వెంకట సాయి హోమ్స్ లో మంగళవారం హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయాన్నే కాలనీలో పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ కలిసి సంతోషంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను జరుపుకున్నారు. దీంతో వెంకట సాయి హోమ్స్ కాలనీలో ఆహ్లాదకరమైన పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం పలువురు కాలనీ పెద్దలు మాట్లాడుతూ తమ కాలనీలో ప్రతి సంవత్సరం హోలీ వేడుకలను ఎంత సంతోషంగా జరుపుకుంటామని, ఈ హోలీ పండుగ అన్ని వర్గాల ప్రజల ఐకమత్యానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. హోలీ వేడుకల్లో కాలనీవాసులు చైతన్య, రమ్య, శిరీష, సమత, అనూష, గౌతమి, రాగ దీప, మల్లిక, అర్చన, స్వాతి, నందిత, వంశీకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మురళి, రాజు, చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా భాషా నైపుణ్యాలు పెరుగుతాయి

ఇస్మాలప్ప ప్రముఖ న్యాయవాది




జహీరాబాద్ **మార్చి 03 (హంస కలంన్యూస్):** విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా వారి తెలుగు, ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు పెరుగుతాయని డి.ఇస్మాలప్ప ప్రముఖ న్యాయవాది అన్నారు. సోమవారం నాడు హోతి-కె బాలికల గురుకులంలో గత నెల 24 న మాజీ మంత్రివర్యులు జె గీత రెడ్డి తల్లి ఈశ్వరి బాయి వర్ధంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు "మహనీయుల స్ఫూర్తి తో ముందుకు సాగాలి" అనే శీర్షిక పై వ్యాస రచన పోటీలునిర్వహించి,గెలిపొందిన విద్యార్థులకు నిఘంటువులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ...విద్యార్థులకు నిఘంటువుల చదవడం ద్వారా వారి భాషా పరిజ్ఞానాన్ని పెంపొందడానికి ఉపయోగ పడతాయని, విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా వారి తెలుగు మరియు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు పెరుగుతాయన్నారు.క్లిష్టమైన పదాలకు అర్థాలు తెలుసుకోవడానికి ఉపాధ్యాయులపై ఆధారపడకుండా, విద్యార్థులు సొంతంగా నేర్చుకునే అలవాటు పెరుగడమే కాకుండా డిక్షనరీలను క్రమం తప్పకుండా వాడటం వల్ల విద్యార్థుల పదజాలం గణనీయంగా మెరుగుపడుతుందని అన్నారు. విద్యార్థులు మహనీయులైన భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అంతటి ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు శ్రీనివాస్, చెందు కుమార్, గురుకులం మాథ్స్ ఉపన్యాసకులు నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ మక్తలో విషాదం: ప్రేమ వ్యవహారంతో యువతి ఆత్మహత్య



సంగారెడ్డి **మార్చి 03 (హంస కలంన్యూస్):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ గ్రామానికి చెందిన మేఘవత్ సోని బాయి 20 , మియాపూర్ మక్తలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్‌లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తు, రెడ్డి ఎంక్లవ్ లో పీజీ హాస్టల్ లో ఉంటూ జీవనం కొనసాగుతుంది. ఒక సంవత్సరం నుండి ఫస్ట్ హెల్త్ క్లినిక్ లోపని చేస్తుంది.సోమవారం సోని పని వెళ్లకుండా హాస్టల్ గదిలోనే ఉంది గదిలో తోటి స్నేహితులు ఉద్యోగాలకు వెళ్లారు. స్నేహితులు రాత్రి 10 గంటల సమయంలో హాస్టల్ రూమ్ కు వచ్చి చూసేసరికి తలుపులు లోపలి నుంచి గడియ పెట్టి ఉన్నాయి. ఎంత పిలిచినా ఉలుకు పలుకు లేదు స్నేహితులు,హాస్టల్ యాజమాన్యం కిటికీ లోనుండి చూడగా సోని పైకప్పు ఉక్కు కు చున్నీతో ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించింది వెంటనే తలుపులు బద్దల కొట్టి లోపలికి వెళ్లి కిందికి దించి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు . సహచరులు గుర్తించి వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ, మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ లో





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 3 మార్చ్ –26:** ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , మాజీ కాటిర్పొరేటర్ సబిహా గోసుద్దీన్ గార్ల తో కలసి పర్వత నగర్ ప్రజల పిలుపు మేరకు పర్వత నగర్ వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్వత్ నగర్ 1007 సర్వే నంబర్ లో ఎంతో కాలం కిందట ప్రభుత్వ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారిని కొందరు వ్యక్తులు కోర్టు ఉత్తర్వుల పేరుతో నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజలు ఎవరు భయపడొద్దని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు భరోసా ఇచ్చారు...పేద ప్రజల ఇళ్లను లాక్కోవడం, పేదల ఇళ్లను ఏదో ఒక కారణం చెప్పి కూల్చివేయడం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. పర్వత్ నగర్ లో స్థలాలను గుంజుకునేందుకు కొందరు చేస్తున్న కుట్రలకు ఎవరు భయాందోళనకు గురికావద్దని సూచించారు. పర్వత్ నగర్ వాసుల సమాచారంతో మంగళవారం ఉదయం స్థానిక మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి స్థానికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వారి ఆందోళనను వ్యక్త పరిచారు. ఇంటి నెంబర్లు, ప్రాపర్టీ ట్యాక్స్ లు, విద్యుత్, మంచినీటి కనెక్షన్లు, ప్రభుత్వ అనుమతి పత్రాలు వంటివి అన్ని ఉన్నా కూడా కోర్టు ఆర్డర్ పేరుతో భయాందోళనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎవరూ కూడా ఆందోళనకు గురికావద్దని ఏమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# నల్ల చెరువు పై చిరునవ్వుల విరబూత






**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 3 మార్చ్ –26:** కూకట్ పల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన నీటి సోధం.... ఒకప్పుడు గ్రామానికి తాగునీరు అందించి వ్యవసాయానికి...పాడిపంటలకు జీవాధారమైన నల్ల చెరువు గడిచిన దశాబ్ద కాలంలో పూర్తిగా మురికి నీరు డ్రైనేజ్ నీరు బురద ఇంకా చెత్తతో నిండిపోయింది. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు అలాగే మరుగున పడిన నీటి వనరులను శుద్ధి చేసి పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా కూకట్ పల్లి నల్ల చెరువును హైడ్రా ఆధ్వర్యంలో పూర్తిగా శుద్ధి చేసి ఆ చెరువుకు పూర్వ వైభవం తెచ్చి చెరువు చుట్టూ పార్కు ఇంకా వాకింగ్ ట్రాక్ నిర్మాణాల ఏర్పాటు చేసిన సందర్భంగా కూకట్ పల్లి గ్రామ ప్రజలతో నల్ల చెరువుకు వ్యాయామం మరియు వాకింగ్ కోసం వచ్చిన స్థానిక ప్రజలతో మాట్లాడిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్. ఈ సందర్భంగా స్థానికులు ఆయనతో వారి అనుభవాలను పంచుకుంటూ రేవంత్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో లేని విధంగా అద్భుతమైన పాలనా సంస్కరణలు తెచ్చి ప్రజలకు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని..... నల్ల చెరువును ఇంత సుందరంగా అద్భుతంగా ఊహించని విధంగా బాగు చేస్తారని అనుకోలేదు అంటూ వారు ప్రభుత్వానికి బండి రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఆశ్చర్యకరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మన కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, అంబఅ నాయకులు, మైనారిటీ నాయకులు, ఒఎ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుక్కలు మృతదేహాన్ని పీక్కు తినడం బాధాకరం :రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి

ఈ ఘటనపై ప్రభుత్వమే బాధ్యత వహించాలి...







జడ్చర్ల **మార్చి 03 (హంస కలంన్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని బాదేపల్లి లో సోమవారం నాగసాల గ్రామానికి చెందిన భీమేష్ అనే వ్యక్తి (32) చెరువు మృతి చెందాడు, దీంతో బాదేపల్లి మార్చురీకి పోస్ట్ మార్టం రూమ్ లో మృతదేహాన్ని ఉంచగా కుక్క పీక్కు తిన్న ఘటనా జరిగిన నేపథ్యంలో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి మంగళవారం బాదేపల్లి ఆసుపత్రిలోని పోస్ట్ మార్టం రూమ్ జడ్చర్ల వంద పడకల ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పోస్ట్ మార్టం రూమ్ ను సందర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అనంతరం రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ తో కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో మృతుదేహాన్ని కుక్కలు పీక్కు తినడం అత్యంత దారుణమైన ఘటన అని ఇది ముమ్మాటికి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అనిమాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు, వంద పడకల ఆసుపత్రి లో మార్చురీ గది నిర్మాణం పూర్తి అయి ఏడాదిన్నర గడుస్తున్న ప్రభుత్వ వైఫల్యం కారణంగానే మార్చురీ గది ప్రారంభోత్సవానికి నొచ్చుకోలేదని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు, మార్చురీ గది ప్రారంభిస్తే ఈ ఘటన జరిగేది కాదని పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ పాత రోజులు తెస్తామన్న మాటను ఇవాళ నిజం చేశారని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఆసుపత్రుల్లో సరైన వైద్యం మందులు అందలేని పరిస్థితి నెలకొందని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు, ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల దవాఖాన జనరేటర్ లేదు అని అన్న విషయాన్ని గుర్తు చేశారు, అవాస్తవాలు మాట్లాడిన రేవంత్ రెడ్డికి కౌంటర్ గా మరుసటి రోజు టిఆర్ఎస్ పార్టీ నాయకులు దవాఖాన కు వెళ్లి జనరేటర్ చూపించి నిజం నిరూపించారని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి అన్నారు, ప్రస్తుతం ప్రజాపాలన లో మార్చురీ గదిలో ఫ్రీజర్ సెక్యూరిటీ ఇతర సౌకర్యాలు లేవని శవాలను కుక్కలు తినే దారుణమైన పరిస్థితి ఏర్పడిందన్నారు, నిరుపేదలంటే ఇంతటి నిర్లక్ష్యమా అంటూ మండిపడ్డారు, సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇన్చార్జిగా ఉన్న జిల్లాలో పరిస్థితి ఇలా ఉంటే మిగతా జిల్లాల్లో ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వానికి నాయకులకు మాటలు ఎక్కువ చేతలు తక్కువ అన్నారు, వంద రోజుల్లో పూర్తిస్థాయి సిబ్బంది నియమిస్తామని ఇప్పటికీ అతిగతి లేదని మండిపడ్డారు, ఇంతటి దారుణ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ దవాఖానను 100% బలోపేతం చేసి వైద్యుల నియమించాలని డిమాండ్ చేశారు, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రభుత్వం లోని మంత్రులు రాజీనామా చేయాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధి రాజీనామా చేయాలని గతంలో ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు రాజకీయ నాయకులు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేశారని ఈ ఘటనలో ప్రభుత్వాన్ని 90% తప్పుంటే అధికారులది 10% తప్పుందని ఈ ఘటన పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని ఇందులో అధికారులను మాత్రమే బలి పశువులు చేయడం సబబు కాదన్నారు,

# మృతదేహాన్ని కుక్కలు పిక్కు తిన్న ఘటనలో నలుగురు అధికారులపై సస్పెన్షన్ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్

జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన :రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్





జడ్చర్ల **మార్చి 03 (హంస కలంన్యూస్):** జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీలో పోస్టుమార్టం నిమిత్తం వచ్చిన శవాన్ని కుక్కలు పిక్కొని తిన్న ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై విచారణ చేపట్టేందుకు రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం సందర్శించారు, జడ్చర్ల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రకళ, డ్యూటీలో ఉన్న వైద్య సిబ్బంది పూర్తి నిర్లక్ష్యంగా ఉన్నారని గుర్తించారు, ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రకళ, ఆర్ఎంఓ హరినాథ్, డ్యూటీ డాక్టర్ మనీషా ఎంఎన్ఓ రవి ప్రకాష్ లపై సస్పెన్షన్ వేటు విధించారు, ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ తీరులో ఆసుపత్రి సూపరింటెండెంట్ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని గత ఆరు నెలల క్రితమే పోస్టుమార్టం గది ఆసుపత్రికి కాంట్రాక్టర్ అప్పగించిన కూడా నూతన పోస్టుమార్టం గదిలో పోస్టుమార్టం నిర్వహించకపోవడంతో పాటు నూతనంగా వచ్చిన ఫ్యూచర్లు ప్రారంభించకపోవడంతోనే ఈ ఘోరమైన సంఘటన చోటుచేసుకుందని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ వెల్లడించారు, దీంతోపాటు ఆసుపత్రి పనితీరు సరిగ్గా లేదని అన్నారు, ఈ ఘటనపై కూడా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఇలాంటి ఘటనలు పునరావృతం వృతం కాకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ తెలిపారు

# ఏబీవీపీ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు







ఆర్మూర్ మండల డివిజన్ **మార్చి 03 (హంస కలంన్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద అంగరంగ వైభవంగా హోలీ వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎబివిపి తెలంగాణ పూర్వ రాష్ట్ర అధ్యక్షులుడ ఇందూర్ విభాగ్ ప్రముఖ్ రేంజర్ల నరేష్ ముఖ్య ఆదిత్య విచ్చేసి హోలీ పండుగలో పాల్గొన్నారు. వారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి లో ప్రతి పండుగ వెనుక ల శాస్త్రీయత దాగి ఉందని,హోలీ పండుగ ముందు రోజు కమదహనం లో పాత వస్తువులు దహనం చేస్తారు అలాగే మనమంతా మనలో ఉన్న దుర్గుణాలను దూరం చేసుకోవాలని అన్నారు.అంతే కాకుండా ఎబివిపి ఎల్లపుడు విద్యార్థుల పక్షాన ఉంటూ విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేస్తూనే,విద్యార్థులు భారతీయ సంస్కృతి,దేశ భక్తి భావాలను నింపడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని, ఈ రోజు ఒకరి పై ఒకరు రంగులు చల్లుకుంటు ఆత్మీయత,సోదర భావంతో మెలుగుతారని,ఇదే విధంగా రాబోయే సంవత్సరమంతా విద్యార్థుల జీవితాల్లో రంగులు వెదజల్లాలని, కులమత బేషజాలు లేకుండా కలిసిమెలిసి ఉండాలని ఇదే స్ఫూర్తిగా ముందుకు సాగాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆల్ యూనివర్సిటీ కన్వీనర్ శివ, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అమృత్ చారి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివ, ప్రాంత వనవాసి కన్వీనర్ అశోక్, యూనివర్సిటీ అధ్యక్షుడు పృథ్వి, యూనివర్సిటీ కార్యదర్శి సమీర్, ఇందూరు జిల్లా కన్వీనర్ అక్షయ్ , మోహన్, ఉపాధ్యక్షులు మనోజ్,ఏబీవీపీ నాయకులు దుర్గా దాస్ మహర్షి, సూర్య రాహుల్, శివ,తదితరులు, పాల్గొన్నారు.

డైలీ న్యూస్ పేపర్ హంస కలం

బుధవారం 04-03-2026

# దళపతిని 27 నంబర్ వెంటాడుతోందా?



దీంతో విజయ్ తీవ్ర ఇబ్బందుల్ని, విమర్శల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. దీనిపై సీబీఐ ఛార్జిషీట్ ధాకలు చేయడం, విజయ్‌ని ఢిల్లీకి విచారణకు పిలవడం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ సినిమాలకు ఫుల్ స్టాప్ పెట్టి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. ఇప్పటికే టీవీకే అనే పేరుతో పార్టీని స్థాపించి తమిళనాడు రాజకీయ పార్టీల్లో గుబులు పుట్టించారు. భారీ బహిరంగ సభని ఏర్పాటు చేసి అభిమానులు, శ్రేయోభిలాషుల జయజయ ధ్వానాల మధ్య తన రాజకీయ పార్టీని ప్రకటించి రాష్ట్ర రాజకీయాల్లో భారీ మార్పులకు శ్రీకారం చుట్టడం తెలిసిందే. అప్పటి నుంచే విజయ్ పొలిటికల్ ఎంట్రీ చుట్టూ నాటకీయ పరిణామాలు జరుగుతున్నాయి. అట్లీ- బన్నీ..సూర్య సైన్స్ ఫిక్షన్‌ని ఫాలో అవుతున్నారా? ఇందులో 27 అనే నంబర్ విజయ్‌ని కలవరపెడుతోందని నెట్టింట ప్రచారం మొదలైంది. ఇంతకీ 27 నంబర్ వెనకున్న స్టోరీ ఏంటీ? దానికీ దళపతి విజయ్ చుట్టూ జరుగుతున్న సంఘటనలకున్న సంబంధం ఏంటీ అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. విజయ్ ఫస్ట్ టైమ్ ప్రచార సభని సెప్టెంబర్ 27న కరూర్‌లో ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ ప్రచార సభ సందర్భంగా అక్కడ ఘోర విషాదం చోటు చేసుకుంది. విజయ్ రోడ్ షో నిర్వహించడంతో అక్కడ అంచనాకు మించి జనం రావడం, పోలీసులు అదుపు చేయలేకపోవడంతో ఘోర విషాదం చోటు చేసుకుని తొక్కిసలాట జరిగిన దాదాపు 40 మందికి పైనే మృతి చెందారు. ఫైనల్‌గా తెలుగు స్టార్‌నే నమ్ముకుంటున్నాడా? దీంతో విజయ్ తీవ్ర ఇబ్బందుల్ని, విమర్శల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. దీనిపై సీబీఐ ఛార్జిషీట్ ధాకలు చేయడం, విజయ్‌ని ఢిల్లీకి విచారణకు పిలవడం తెలిసిందే. ఆ తరువాత అక్టోబర్ 27న విక్టిమ్ మీట్ పేరుతో కరూర్ తొక్కిసలాటలో ప్రాణాలు పోగొట్టుకున్న వారి కుటుంబాలని కలిసి విజయ్ ఓదార్చడం, దానిపై కూడా విమర్శలు వెల్లువెత్తడం జరిగింది. జయలలిత వీర విధేయుడు, అన్నాడీఎంకే పార్టీ బహిష్కృత నేత సెంగొట్టైయాన్ నవంబర్ 27న విజయ్ సమక్షంలో టీవీకే పార్టీలో చేరారు. తను టీవీకే పార్టీలో చేరడంతో తమిళ రాజకీయాల్లో సరికొత్త చర్చ మొదలైంది. ఈ విషయం పక్కన పెడితే జన నాయగన్ ఆడియోలాంచ్‌ని డిసెంబర్ 27న కౌలాలంపూర్‌లో నిర్వహించడం, అక్కడి అధికారులు దీన్ని రాజకీయ వేదికగా భావించే ఎలాంటి స్టేట్మెంట్‌లు ఇవ్వరాదని, అలా ఇస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. వరుస సంఘటనలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న విజయ్‌కి ఆయన వైఫ్ సంగీత ఫిబ్రవరి 27న తనకు విజయ్ నుంచి విడాకులు కోరుతూ చెంగల్ పట్టు జిల్లా కోర్టులో పిటీషన్ వేయడం సంచలనం సృష్టిస్తోంది. 1999లో విజయ్, సంగీత ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. విజయ్‌తో 27 ఏళ్ల బంధానికి గుడ్ బై చెబుతూ సంగీత కోర్టుకి ఎక్కడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఈ వరుస సంఘటనలన్నీ పరిశీలిస్తూ విజయ్‌ని 27 టెన్షన్ పెడుతూ ఎంటాడుతోందని, మార్చి 27 విడాకుల కేసులో విజయ్‌కి ఎలాంటి షాక్ తగలనుందోనని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.

## పెళ్లి తర్వాత విజయ్, రష్మిక కీలక నిర్ణయం మెచ్చుకుంటున్న అభిమానులు





టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండ తన సతీమణి రష్మిక మందన్నతో కలిసి తన సొంతూరుకు వెళ్లారు. పెళ్లి తర్వాత మొదటిసారిగా తన గ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా, బల్మూర్ మండలం, తుమ్మెన్‌పేటలో కుటుంబంతో కలిసి సందడి చేశారు. అక్కడ నూతనంగా నిర్మించిన ఇంట్లో సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. అలాగే ఊరందరికీ పెళ్లి విందు ఏర్పాటు చేశా. ఈ స్టార్ జంట రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఇటీవలే వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన హీరో విజయ్ దేవరకొండ తన సతీమణి రష్మిక మందన్న, కుటుంబ సభ్యులతో కలిసి సొంత ఊరు తుమ్మన్ పేటకు వెళ్లారు. నాగర్ కర్నూలు జిల్లాలోని బల్మూరు మండలంలో ఉన్న తుమ్మన్ పేట విజయ్ సొంతూరు. పెళ్లైన తర్వాత తొలిసారి సొంతూరుకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు విజయ్ దేవరకొండ. దీంతో తుమ్మన్ పేట గ్రామస్థులు విజయ్ కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. ఈ గ్రామంలో ఉన్న తమ స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం జరుపుకున్నారు విజయ్, రష్మిక. అలాగే స్థానిక ప్రజలందరికీ విజయ్ కుటుంబ సభ్యులు పెళ్లి విందు ఏర్పాటు చేశారు. అనంతరం రష్మిక, విజయ్ ఇద్దరూ అక్కడున్న ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ సొంత గ్రామంలో పెళ్లి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. "సొంత గ్రామంలో పెళ్లి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంది. మా జంటకు ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మన గ్రామానికి చాలా మంచి పనులు చేయాలని ఉంది. ఒక్కొక్కటిగా చేసుకుంటూ వెళ్దాం. ఇక్కడ మాకు సొంత ఇళ్లు, పొలమూ ఉన్నాయి. ఇక నుంచి తరుచుగా మన గ్రామానికి వస్తాను. అచ్చం పేట డివిజన్ లో ఉన్న 44 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 9, 10వ తరగతి విద్యార్థులకు విజయ్ దేవరకొండ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున స్కాలర్ షిప్స్ అందిస్తాం" అన్నారు. మరోవైపు మార్చి 4న హైదరాబాద్ లో రష్మిక, విజయ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సినీప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరు కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విజయ్, రష్మిక ఇద్దరు చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. అలాగే వీరిద్దరి కలిసి రణబాలి చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల విడుదలైన ఏందయ్యా సామీ సాంగ్ వైరలవుతుంది.

## సన్నీ లియోన్ 16 కోట్ల లగ్జరీ ఇల్లు చూశారా? ముంబై నడిబొడ్డున అద్భుతమైన పెంట్‌హౌస్





సినిమా ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సన్నీ లియోన్. కేవలం వెండి తెరపైనే కాకుండా వ్యాపారవేత్తగా కూడా ఆమె రాణిస్తున్నారు. ఇన్‌ఫేమస్ ఇన్నర్‌వేర్, అఫెట్టో సువాసనల శ్రేణి, చికా లోకా రెస్టారెంట్ వంటి ఎన్నో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అయితే తాజాగా ప్రముఖ దర్శకురాలు ఫరా ఖాన్ తన 'ఫన్ విత్ ఫరా' షో కోసం సన్నీ నివాసానికి వెళ్లారు. అక్కడ సన్నీ తన వ్యక్తిగత జీవితం, అందమైన ఇల్లు మరియు తన పిల్లల గురించి పంచుకున్న ఆసక్తికర విశేషాలేంటో తెలుసుకుందాం. ఆమె ఒక అంతర్జాతీయ నటి.. ఒక విజయవంతమైన పారిశ్రామికవేత్త. ముంబైలోని అంధేరీలో ఆమెకు 16 కోట్ల రూపాయల విలువైన ఒక అందమైన పెంటౌస్ ఉంది. గత 15 ఏళ్లుగా తన భర్త డానియల్ వెబర్, ముగ్గురు పిల్లలతో కలిసి ఆమె అక్కడే నివసిస్తున్నారు. బయట ప్రపంచానికి ఆమె జీవితం చాలా రంగులమయంగా కనిపిస్తుంది, కానీ ఆ అందమైన గోడల వెనుక ఒక తల్లిగా ఆమె అనుభవించిన వేదన, కన్నీళ్లు ఎవరికీ తెలియవు.

ఫరా ఖాన్ తో జరిపిన సంభాషణలో సన్నీ తన జీవితంలోని అత్యంత విషాదకరమైన క్షణాలను పంచుకున్నారు.

**సన్నీ లియోన్ 'కలల సౌధం'..**

ముంబైలోని సన్నీ నివాసంలో అడుగుపెట్టగానే అద్దాలతో అలంకరించిన గ్రాండ్ ఎంట్రన్స్ లాబీ కనిపిస్తుంది. నలుపు మరియు తెలుపు రంగుల టైల్స్ తో ఈ ఇల్లు ఎంతో క్లాసీగా ఉంటుంది. లివింగ్ రూమ్ అంతా ఓపెన్ ఫ్లోర్ ప్లాన్ తో ఉండి, డైనింగ్ స్పేస్ తో కలిసిపోయి ఉంటుంది. ఇంటి లోపల ఉన్న పెయింటింగ్స్ మరియు కళాఖండాల్లో కొన్ని ఆమె ప్రపంచవ్యాప్తంగా సేకరించినవి కాగా, మరికొన్ని తన పిల్లలతో కలిసి స్వయంగా తయారు చేసినవి. నేపాల్ నుండి తెచ్చిన బుద్ధుడి పెయింటింగ్, పిల్లలతో కలిసి వేసిన న్యూయార్క్ స్కైలైన్ పెయింటింగ్ వంటివి ఈ ఇంటికి ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తాయి.

**ఐవీఎఫ్ ప్రయాణం**

పిల్లల గురించి మాట్లాడుతున్నప్పుడు సన్నీ ఎంతో ఎమోషనల్ అయ్యారు. తల్లి కావాలనే కోరికతో ఐవీఎఫ్ (×ఎఖీ) పద్ధతిని ఎంచుకున్నప్పుడు.. దురదృష్టవశాత్తు నలుగురు ఆడపిల్లలను కోల్పోయినట్లు ఆమె వెల్లడించారు. "అది నా మనసును ముక్కలు చేసిన సంఘటన" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫరా ఖాన్ కూడా తనకు రెండుసార్లు ఐవీఎఫ్ విఫలమైందని గుర్తుచేసుకున్నారు. ఆ బాధాకరమైన ప్రయాణం తర్వాతే సన్నీ దంపతులు నిషాను దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. నిషా దత్తత తీసుకున్న బిడ్డ అనే విషయాన్ని తాము ముందుగానే ఆమెకు చెప్పామని సన్నీ తెలిపారు. సన్నీ పదేళ్ల కుమార్తె నిషా అప్పుడే ఒక ఆవిష్కర్తగా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె 'బూబాక్స్' (దీశీశీఎశీఇ) అనే వినూత్నమైన వస్తువును కనిపెట్టింది. ఇది ఒక టిష్యూ బాక్స్, దానికి అనుబంధంగా ఒక డస్ట్‌బిన్ ఉంటుంది, దీనివల్ల వాడిన టిష్యూలను వెంటనే పారేయడం సులభం అవుతుంది. ఈ ఆలోచనకు పేటెంట్ కూడా లభించిందని, తన కూతురు దీని ద్వారా డబ్బు కూడా సంపాదిస్తోందని సన్నీ గర్వంగా చెప్పుకొచ్చారు.

**అదిరిపోయే కిచెన్?..**

దర్శకురాలు ఫరా ఖాన్ సన్నీ ఇంటి కిచెన్ చూసి అబ్బురపడ్డారు. తెలుపు రంగులో ఉండే విశాలమైన ఈ కిచెన్ లాస్ ఏంజిల్స్ లోని ఇళ్ల తరహాలో ఉంటుందని ఆమె కితాబిచ్చారు. అలాగే పచ్చదనంతో నిండిన విశాలమైన బాల్కనీ డెక్ కూడా ఈ ఇంటికి ప్రధాన ఆకర్షణ. ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరడానికి ఇది ఒక చక్కని ప్రదేశం. గ్లామర్ లోకంలో ఎంత బిజీగా ఉన్నా, సన్నీ లియోన్ తన ఇంటిని మరియు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో ఈ ఎపిసోడ్ ద్వారా అర్థమవుతుంది. కష్టాలను ఎదుర్కొని నిలబడిన ఆమె ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకం.

## పెద్ది ప్రీ రిలీజ్ విధ్వంసం.. నాన్-థియేట్రికల్‌లో రామ్ చరణ్ సునామీ..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'పెద్ది'. ఉప్పెన సంచలనం తర్వాత డైరెక్టర్ బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తోన్న రెండో సినిమా ఇది. దీంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై భారీగా హైప్ నెలకొంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన చికిరి సాంగ్ యూట్యూబ్ లో సంచలనం సృష్టించింది. ఇక ఇప్పుడు రెండో సింగిల్ 'రాయ్ రాయ్ రా రా' విడుదలపై క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఒక స్టార్ హీరో అసలైన స్టామినా ఏంటనేది ఒక ఫ్లాప్ వచ్చిన తర్వాతే స్పష్టంగా బయటపడుతుంది. గేమ్ ఛేంజర్ లాంటి అనూహ్యమైన ఫలితం తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మార్కెట్ ఎలా ఉండబోతోందా అని లెక్కలు వేసుకున్న ట్రేడ్ పండితుల మైండ్ బ్లాక్ చేస్తోంది ఆయన తాజా చిత్రం 'పెద్ది'. ఈ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ చూస్తుంటే ఫ్యూజులు ఎగిరిపోతున్నాయి. ఏప్రిల్ 30న సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా.. రిలీజ్‌కు ముందే నాన్-థియేట్రికల్ మార్కెట్‌లో రికార్డుల సునామీ సృష్టిస్తోంది. అసలు థియేటర్లలో ఇంకా ఒక్క టికెట్ కూడా తెగకముందే ఈ రేంజ్ బిజినెస్ జరుగుతుందంటే.. బాక్సాఫీస్ దగ్గర రామ్ చరణ్ బ్రాండ్ వాల్యూ ఏంటో, గ్లోబల్ స్టార్ ఇమేజ్ పవర్ ఏంటో ట్రేడ్ వర్గాలకు అర్థమైపోతోంది. ప్రీ రిలీజ్ పరంగా రికార్డులు తిరగరాస్తూ ట్రేడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది పెద్ది ఇప్పుడు. ముఖ్యంగా ఌు రైట్స్ పరంగా ఈ చిత్రం టాప్ లేపేస్తుంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్‌ను ప్రముఖ దిగ్గజ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కళ్లు చెదిరే ధరకు దక్కించుకున్నట్లు సమాచారం. అన్ని భాషలకు కలిపి ఏకంగా రూ. 115 కోట్ల నుంచి రూ. 130 కోట్ల మేర నెట్‌ఫ్లిక్స్ డీల్ క్లోజ్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. పాన్ ఇండియా వైడ్‌గా చరణ్‌కు ఉన్న రీచ్, ముఖ్యంగా నార్త్ మార్కెట్‌లో ఆయనకున్న క్రేజ్ వల్లే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ఈ స్థాయిలో పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చాయి. ఒక రకంగా చెప్పాలంటే కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే నిర్మాతలకు చాలా వరకు బడ్జెట్ రికవరీ అయిపోయినట్లే లెక్క. ఇక టెలివిజన్ శాటిలైట్, ఆడియో హక్కుల విషయానికొస్తే.. ఇక్కడ కూడా చరణ్ తన మార్క్ చూపిస్తున్నాడు. 'పెద్ది' ఆల్ లాంగ్వేజెస్ శాటిలైట్ రైట్స్ సుమారు రూ. 50 కోట్ల నుంచి రూ. 70 కోట్ల మధ్య అమ్ముడుపోయే అవకాశం ఉందని ట్రేడ్ పండితుల అంచనా. ఇందులో కేవలం తెలుగు వెర్షన్ శాటిలైట్ హక్కులే రూ. 35 నుంచి 40 కోట్ల రేంజ్‌లో పలుకుతుండగా.. హిందీ, ఇతర భాషల హక్కుల ద్వారా మరో రూ. 20 నుంచి 30 కోట్లు వచ్చే ఛాన్స్ ఉంది. మరోవైపు మ్యూజిక్ రైట్స్‌ను కూడా ప్రముఖ ఆడియో సంస్థ టీ-సిరీస్ ఏకంగా రూ. 35 కోట్లు వెచ్చించి సొంతం చేసుకోవడం గమనార్హం. ఆడియో పరంగా ఈ రేంజ్ ఫిగర్ రావడం ట్రేడ్‌ను ఆశ్చర్యపరుస్తోంది. ఇప్పటికే విడుదలైన చికిరీ చికిరీ పాట రప్ఫాడిస్తుంది.. ఏఆర్ రెహ్మాన్ బ్రాండ్ వ్యాల్యూ కూడా మ్యూజిక్ రైట్స్‌కు హెల్ప్ అవుతుంది. ఇండియాలోనే కాదు ఓవర్సీస్‌లోనూ 'పెద్ది' క్రేజ్ మామూలుగా లేదు. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ఏర్పడిన ఫాలోయింగ్ దృష్ట్యా.. ఓవర్సీస్ థియేట్రికల్ రైట్స్ సునాయాసంగా రూ. 40 కోట్లకు పైగానే అమ్ముడుపోయాయని తెలుస్తుంది. ఇవన్నీ కలుపుకుంటే.. ఓటీటీ, శాటిలైట్, ఆడియో, ఓవర్సీస్ రూపంలో 'పెద్ది' నాన్-థియేట్రికల్ బిజినెస్ అప్పుడే రూ. 275 కోట్లను ఈజీగా దాటేసింది. అంటే థియేట్రికల్ రిలీజ్‌కు ముందే.. ఏ మాత్రం రిస్క్ లేకుండా నిర్మాతలు సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోయారన్నమాట. చరణ్ బ్రాండ్ మాత్రమే ఈ స్థాయి ప్రీ-రిలీజ్ బిజినెస్‌ను ఏకపక్షంగా డ్రైవ్ చేస్తుందని ఇండస్ట్రీ అనలిస్టులు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. బుచ్చిబాబు సాన ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. మొత్తంగా చూసుకుంటే ఒక ఫ్లాప్ ఎఫెక్ట్ తన బిజినెస్ పై ఏమాత్రం పడకుండా మెగా వారసుడు పర్ఫెక్ట్‌గా రప్ఫాడిస్తున్నాడు. ముందు సినిమా ఫలితం ఎలా ఉన్నా, అది చరణ్ బాక్సాఫీస్ పుల్‌ను ఇసుమంత కూడా డ్యామేజ్ చేయలేకపోయిందని 'పెద్ది' లెక్కలు నిరూపిస్తున్నాయి. ఏప్రిల్ 30న బరిలో దిగుతున్న ఈ చిత్రం, కేవలం నాన్-థియేట్రికల్‌గానే కాదు, థియేట్రికల్ బిజినెస్‌లోనూ భారీ సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. చూడాలిక.. ఏం జరగబోతుందో..?



## కియారా అందాల విధ్వంసం.. టాక్సిక్ రొమాంటిక్ తబాహీ.. ఫ్యాన్స్ డిజప్పాయింట్..!



కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న చిత్రం 'టాక్సిక్'. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఇదివరకు విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో మొత్తం ఐదుగురు హీరోయిన్లు నటిస్తున్నారు. అయితే తాజాగా ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. యశ్, కియారా ఆద్వాణిల మధ్య సాగే 'తాబాహీ..' ఈ పాటను విశాల్ మిశ్రా ఆలపించగా రామజోగయ్య శాస్త్రి తెలుగు సాహిత్యం రాశారు. రాకింగ్ స్టార్ యశ్, బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా సినిమా టాక్సిక్. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా 'తబాహీ' అనే సాంగ్ ఆడియోను మేకర్స్ విడుదల చేశారు. హిందీలో 'తబాహీ' అంటే విధ్వంసం అని అర్థం. టైటిల్‌కు తగ్గట్లుగానే ఈ పాట ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. భారీ అంచనాలతో వస్తున్న ఈ సినిమా నుంచి వచ్చిన ఈ రొమాంటిక్ ట్రాక్ ఆడియో మ్యూజిక్ లవర్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ పాట కోసం రిలీజ్ చేసిన పోస్టర్స్ చూస్తుంటే కియారా అద్వానీ అందాల విధ్వంసమే కనిపిస్తోంది. యశ్ ఆమెను ఎత్తుకుని అలా రొమాంటిక్‌గా నడుస్తున్న స్టిల్ నెటిజన్లకు పిచ్చ పిచ్చగా నచ్చేసింది. వీళ్లిద్దరి కెమిస్ట్రీ తెరపై వేరే లెవెల్‌లో ఉండబోతుందని ఈ ఒక్క పోస్టర్‌తోనే అర్థమైపోతోంది. అంతా బాగానే ఉన్నా.. పాట విన్నాక ఆడియన్స్ మాత్రం బాగా డిసప్పాయింట్ అయ్యారు. ఈ పోస్టర్స్‌లో గమనించాల్సిన మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. కియారా కళ్ళకు ఉన్న స్పెషల్ లుక్. దీన్ని బట్టి చూస్తే సినిమాలో కియారా బ్లైండ్ రోల్ చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఒక భారీ కమర్షియల్ సినిమాలో స్టార్ హీరోయిన్ ఇలాంటి ఛాలెంజింగ్ రోల్ చేయడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. అయితే ఈ సాంగ్ రిలీజ్ తర్వాత ఫ్యాన్స్ మాత్రం కాస్త హర్ట్ అయ్యారు. కియారా, యశ్ కాంబోలో అదిరిపోయే విజువల్స్‌తో కనీసం లిరికల్ వీడియో అయినా వస్తుందని యశ్ అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూశారు. కానీ మేకర్స్ కేవలం ఆడియోను మాత్రమే వదిలి ఫ్యాన్స్‌ను డిజప్పాయింట్ చేశారు. విజువల్ ట్రీట్ మిస్ అవ్వడంతో సోషల్ మీడియాలో తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. వీడియో గ్లింప్స్ లేదా మేకింగ్ షాట్స్ లాంటివి ఏమైనా జోడించి ఉంటే ఈ పాటకు మరింత బజ్ వచ్చేదని కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ పాట ట్యూన్, సింగింగ్ విషయానికి వస్తే.. బాలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ విశాల్ మిశ్రా తన మార్క్ చూపించాడు. ఈ 'తబాహీ' పాటకు స్వయంగా ఆయనే మ్యూజిక్ కంపోజ్ చేయడంతో పాటు తనదైన స్టైల్లో అద్భుతంగా పాడాడు. విశాల్ వాయిస్‌లోని మ్యాజిక్ ఈ రొమాంటిక్ ట్రాక్‌కు పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యింది. లిరిక్స్ కూడా క్యాచీగా ఉండటంతో ఆడియో పరంగా ఈ పాట చార్ట్‌బస్టర్‌గా నిలవడం గ్యారెంటీ అనిపిస్తోంది. వీడియో లేకపోయినా, కేవలం ఆడియోతోనే ఈ రేంజ్ రెస్పాన్స్ వస్తుందంటే రేపు థియేటర్లలో విజువల్స్‌తో కలిపి చూస్తే ఇంకెంత ఇంపాక్ట్ ఉంటుందో ఊహించుకోవచ్చు. మార్చి 19న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో 'టాక్సిక్' ప్రమోషన్స్ జోరును మేకర్స్ అమాంతం పెంచేశారు. వరుస అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్ క్రియేట్ చేస్తున్నారు. కియారా అద్వానీ గ్లామర్ ప్లస్ బ్లైండ్ క్యారెక్టర్, విశాల్ మిశ్రా మ్యూజిక్, దానికి తోడు యశ్ స్వాగ్.. ఇవన్నీ కలిపి మార్చి 19న బాక్సాఫీస్ దగ్గర నిజమైన 'తబాహీ' సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. ఫ్యాన్స్ ఆశిస్తున్నట్లుగా త్వరలోనే ఈ పాట తాలూకు వీడియో గ్లింప్స్ కూడా బయటకు వస్తుందేమో చూడాలి. సినిమా అయితే అనుకున్న టైమ్‌కు వచ్చేస్తుంది. రాబోయే 10 రోజుల్లో సినిమాకు సంబంధించిన మరిన్ని ప్రమోషన్స్ జరగబోతున్నాయి.

## అల్లు శిరీష్ రిసెప్షన్‌లో 1000 కోట్ల క్లబ్ డైరెక్టర్


అట్లీ కేవలం ఒక అతిథిగా మాత్రమే కాకుండా, అల్లు కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా ఈ వేడుకలో కనిపించారు.



ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో దర్శకుడు అట్లీ పేరు ఒక సంచలనం. సినిమాతో వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరిన ఈ యంగ్ డైరెక్టర్ క్రేజ్ రోజురోజుకూ ఆకాశాన్ని తాకుతోంది. అందుకే ఆయన ఎక్కడ కనిపించినా అది హాట్ టాపిక్ అవుతోంది. తాజాగా అల్లు శిరీష్ - నైనికల ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్‌లో అట్లీ ప్రత్యక్షమవ్వడం అందరి దృష్టిని ఆకర్షించింది. గతంలో అంబానీ ఇంట జరిగిన అపర కుబేరుల వివాహ వేడుకలో సందడి చేసిన అట్లీ.. ఇప్పుడు మళ్ళీ తన ప్రాధాన్యతా క్రమంలో అల్లు వారి వేడుకలో మెరవడం విశేషం. అట్లీ- బన్నీ..సూర్య సైన్స్ ఫిక్షన్‌ని ఫాలో అవుతున్నారా? ౨ాఁజవతీఅంవఎవత్ ఈ వేడుకలో అట్లీ తన స్టైలిష్ లుక్‌తో అందరినీ ఆకట్టుకున్నారు. ఖరీదైన సూట్ ధరించి ఎంతో క్లాసీగా విచ్చేసిన ఆయన వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా విందులో టాలీవుడ్ దిగ్గజాల నడుమ అట్లీ మెరిసిపోయాడు. ఇదే వెన్యూ వద్ద కామెడీ కింగ్ బ్రహ్మీ సరదాగా ముచ్చటించడం చూస్తుంటే వేదికకు వెలుగు వచ్చింది. అట్లీ కేవలం ఒక అతిథిగా మాత్రమే కాకుండా, అల్లు కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా ఈ వేడుకలో కనిపించారు. దీనికి ప్రధాన కారణం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో అతడు చేస్తున్న భారీ ప్రాజెక్ట్. వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ మూవీ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. భారతీయ సినీ చరిత్రలోనే మరో టెక్నికల్ వండర్‌ను, అల్లు అర్జున్‌కు మరో 1000 కోట్ల క్లబ్ సినిమాను అట్లీ అందించబోతున్నాడనే అంచనాలతో ప్రపంచం కళ్లన్నీ ఇప్పుడు ఈ దర్శకుడిపైనే ఉన్నాయి. ౨ాశ్రీంశీ =ఖుఁ - ఫైనల్‌గా తెలుగు స్టార్‌నే నమ్ముకుంటున్నాడా? ఈ గ్రాండ్ రిసెప్షన్‌లో అట్లీతో పాటు టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు కూడా సందడి చేశారు. మెగా బ్రదర్ నాగబాబు, ఆయన ఫ్యామిలీ, ప్రముఖ నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి, ఆస్కార్ విజేత చంద్రబోస్ వంటి దిగ్గజాలు ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇంతమంది సెలబ్రిటీల మధ్య అట్లీ ప్రత్యేకంగా నిలవడం ఆయన ప్రస్తుత పాన్ ఇండియా ఇమేజ్‌కు అద్దం పడుతోంది. మొత్తానికి అంబానీల వెడ్డింగ్ తర్వాత అట్లీ అటెండ్ అయిన టాప్ 5 వెడ్డింగ్స్‌లో అల్లు శిరీష్ వివాహ వేడుక చేరిపోయింది. ఒకవైపు భారీ సినిమాతో సెట్లో బిజీగా ఉన్నా.. అల్లు అర్జున్‌తో ఉన్న స్నేహం కోసం అట్లీ సమయం కేటాయించి రావడం మెగా అభిమానులను ఖుషీ చేస్తోంది. అయితే అప్పట్లో అనంత్ అంబానీ పెళ్లి కోసం అట్లీ ఒక 10ని.ల యానిమేటెడ్ ఫిలిమ్‌ని కూడా చిత్రీకరించడం ఆసక్తిని కలిగించింది. మార్చి 6న జరగనున్న ప్రధాన వివాహ ఘట్టానికి కూడా మరికొంతమంది స్టార్స్ విచ్చేసే అవకాశం ఉంది.

## ఫైనల్‌గా తెలుగు స్టార్‌నే నమ్ముకుంటున్నాడా?

ఈ నేఫథ్యంలోనే బోయపాటి శ్రీను బాలీవుడ్ హీరోని పక్కన పెట్టి తెలుగు హీరోనే నమ్ముకుంటున్నాడని, ఫైనల్‌గా రానాతో భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి.



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్స్ చాలా వరకు పాన్ ఇండియా మూవీస్ కోసం పరుగులు పెడుతున్నారు. అయితే కొంత మంది మాత్రం ఆ రేసులో వెనుకబడిపోతున్నారు. ఎలాగైనా ఆ ట్రాక్‌లోకి వెళ్లాలని కొంత మంది ప్రయత్నిస్తుంటే మరి కొంత మంది విఫలమవుతున్నారు. అయినా సరే పట్టువదలని విక్రమార్కుల్లా ట్రై చేస్తూనే ఉన్నారు. ఈ జాబితాలో ముందు వరుసలో నిలుస్తున్నాడు యాక్షన్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను. టాలీవుడ్‌లో హార్డ్ కోర్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన బోయపాటి ఇంత వరకు పాన్ ఇండియా సినిమా చేయలేదు. అట్లీ- బన్నీ..సూర్య సైన్స్ ఫిక్షన్‌ని ఫాలో అవుతున్నారా? ఒక సారి ట్రై చేసి విఫలమయ్యాడు. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి చేసిన -అఖండ 2-ని పాన్ ఇండియా మూవీగా రిలీజ్ చేశాడే కానీ అనుకున్న విధంగా సక్సెస్ కాలేకపోయాడు. బ్లాక్ బస్టర్ హిట్ ఫిల్మ్ -అఖండ-కు సీక్వెల్‌గా రూపొందిన ఈ మూవీ తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ అయింది కానీ తెలుగులో తప్ప ఎక్కడా సౌండ్ చేయలేకపోయింది. తెలుగులో కూడా అనుకున్న విధంగా ఆకట్టుకోలేకపోయినా కొంత వరకు ఫరవాలేదు అనిపించింది. ౨ాశ్రీంశీ =ఖుఁ - కల్ట్ హారర్‌లో కిల్లర్ కాంబినేషన్! దీంతో బోయపాటి శ్రీను పాన్ ఇండియా డ్రీమ్ డ్రీమ్‌గానే మిగిలిపోయింది. దీంతో ఈ సారి కచ్చితంగా పాన్ ఇండియా మూవీతో రచ్చ చేయాల్సిందేనని కంకణం కట్టుకున్న బోయపాటి దీని కోసం బాలీవుడ్ హీరోల వెంటపడ్డాడు. -ధురంధర్-తో వరల్డ్ వైడ్‌గా సంచలనం సృష్టిస్తున్న క్రేజీ స్టార్ రణ్‌వీర్ సింగ్‌ని తన తదుపరి పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం బోయపాటి ఎంచుకున్నాడని, తనకు స్టోరీ కూడా చెప్పాడని వార్తలు షికారు చేశాయి. అయితే రీసెంట్‌గా రణ్‌వీర్ సింగ్ -ధురంధర్- మూవీతో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సెంటిమెంట్ ని ఆ నటుడు నమ్ముతాడా? ఈ నేపథ్యంలో రణ్‌వీర్‌తో సినిమాలు చేయాలని బాలీవుడ్ డైరెక్టర్లు చాలా మంది అతని వెంటపడుతున్నారు. దీంతో బోయపాటి ప్రాజెక్ట్ ఇప్పట్లో పట్టాలెక్కడం కష్టమని, ఈ ప్రాజెక్ట్‌ని రణ్‌వీర్ హోల్డ్‌లో పెట్టారని ప్రచారం జరుగుతోంది. ఈ నేఫథ్యంలోనే బోయపాటి శ్రీను బాలీవుడ్ హీరోని పక్కన పెట్టి తెలుగు హీరోనే నమ్ముకుంటున్నాడని, ఫైనల్‌గా రానాతో భారీ పాన్ ఇండియా మూవీకి శ్రీకారం చుట్టబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. రానాకు దక్షిణాదితో పాటు ఉత్తరాది ప్రేక్షకుల్లోనూ మంచి క్రేజ్ ఉండటంతో తన స్క్రిప్ట్‌కి రానానే పర్‌ఫెక్ట్ అని బోయపాటి భావిస్తున్నాడని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. అంతే కాకుండా రణ్‌వీర్‌కు వినిపించిన స్టోరీనే రానాతో చేయాలని, అంతే కాకుండా ఇంత వరకు చేయని భారీ స్కేల్‌లో ఈ మూవీని తెరపైకి తీసుకురావాలని దర్శకుడు బోయపాటి శ్రీను ప్లాన్ చేస్తున్నట్టుగా చెబుతున్నారు. ఈ సారైనా బోయపాటి అనుకున్న స్థాయిలో పాన్ ఇండియా సక్సెస్‌ని సాధిస్తాడా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.